

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 56 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 26, జనవరి 2026 | పేజీలు 6 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# అనర్హుల చేతిలో.. ఆత్మగౌరవ జెండా





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఆత్మగౌరవ రక్షణకు ప్రత్యేకగా నిలుస్తున్న భారతదేశ త్రివర్ణ పథకం అనర్హుల చేతిలో నలిగిపోతుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.దేశ గౌరవాన్ని కాపాడాల్సిన లెక్కలేనంత మంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అనర్హత హోదాలో జాతీయ జెండాను ఎగరవేస్తున్నారు అన్నారు.నేడు జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ జెండాను ఎగరవేస్తూ దేశ గౌరవం గురించి దేశ గొప్పతనాన్ని గురించి ప్రసంగాలు ఇవ్వడం జరుగుతుండగా 90 శాతం ప్రసంగాలు సత్యదూరమైన వ్యక్తిగత స్వభావాలతో ముడిపడి ఉండి ప్రజలను బోల్తా కొట్టించడంలో ఆరితేరిపోతున్నా యన్నారు.నాయకులు అనుసరిస్తున్న విధానాలు పాలకులు అనుసరిస్తున్న విధానాలు అధికారులు అనుసరిస్తున్న విధానాలకు పూర్తిగా విభిన్నమైన రీతిలో గౌరవ ప్రధాన్ని ప్రదర్శిస్తున్నామంటూ జాతీయ జెండాను ఎగరవేస్తుండడం సరికాదంటూ రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా పూర్తిగా తప్పు పట్టారు.భారత దేశ గౌరవాన్ని భారతదేశ రక్షణకు ప్రాణత్యాగాలను సైతం లెక్కచేయకుండా నిజాయితీగా నిలబడుతున్న భారత సైనికులు జాతీయ జెండాలు గౌరవిస్తున్న తీరు దేశవ్యాప్తంగా ఎక్కడా చూడలేమన్నారు.మాటవరసకే జాతీయ జెండాను ఎగరవేయడం జరుగుతుండగా చాలా చోట్ల అనర్హత హోదాలో జాతీయ జెండాను ఎగరవేయడం తీరని తప్పుగా భావించాలన్నారు.అబద్దాలతో అందలమెక్కుతూ,అధికార హోదాలో అక్రమాలకు పాల్పడుతూ గణతంత్ర దినోత్సవం అనగానే గల్లి గల్లికి నీతులు వల్లించే నీచ బుద్ధి కలిగినోళ్లు కోట్ల సంఖ్యలో పెరిగిపోతున్నారన్నారు.దేశంలో పెరిగిపోతున్న అసమానతలు గమనిస్తుండగా భారత్ మాతాకీ జై అనే పదం మరుగునపడుతూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు జై కొట్టే రోజులలో గణతంత్ర దినోత్సవాలు జరుపుకోవాల్సిన స్థితికి చేరామన్నారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసుకున్న వీరుల జీవిత చరిత్రకు ఎంతో గౌరవం ఇవ్వాల్సిన సందర్భాలలో వాళ్ల ప్రాణ త్యాగాలను జ్ఞాపకం చేసుకునే భాగంలోనే గణతంత్ర

- మిగతా 2లో..

దేశ గౌరవానికి స్థిరత్వాన్ని ఇచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

భారత రాజ్యాంగాన్ని మించిన గ్రంథం భారతదేశంలో లేదు

దేశంలో సత్యాన్ని మాట్లాడే స్వేచ్ఛ లేదు

అందరి "కసి" ప్రశ్నించే వాళ్లపై పడుతుంది

జర్నలిస్టుల ఉసురు పోసుకుంటున్న రాజకీయ నాయకులు

సోషల్ మీడియా వేదికగా బూతు పురాణంతో రెచ్చిపోతున్నారు

దేశంలో ప్రాణాలను లెక్కచేయని ఏకైక జీవులు జర్నలిస్టులు

దేశ గౌరవాన్ని కించపరిచే వాళ్లే జాతీయ జెండాను ఎగరవేస్తున్నారు

భారత్ మాతాకీ జై మరుగున పడుతుంది ?

గుళ్ళు గోపురాలు మందిరాలు ఆలయాలు దేవాలయాలు కూల్చేస్తున్నారు


మువ్వన్నెల జెండాపై మురిసిపోవాల్సిన దేశ ఆర్థిక లాభాలు

ప్రజాస్వామ్య మూలాలను కసిధీర మంట కలుపుతున్నారు

డాక్టర్ బరిగెల శివ

## పాట ఒక ప్రశ్న స్వరం ఒక పోరాటం

గ్రామీణ గుండె నుంచి జనగుండెల దాకా పెరుముల సరస్వతి



2

## నాంపల్లి అగ్నిప్రమాదం..

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా**

నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా

ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం

షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ

బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి



4

## పాట ఒక ప్రశ్న స్వరం ఒక పోరాటం

గ్రామీణ గుండె నుంచి జనగుండెల దాకా పెరుముల సరస్వతి

2

## ప్రియుడు దక్కలేదని..

**హెచ్ఐవీ ఇంజెక్షన్!**

అతని భార్యకు ప్రాణాంతక రక్తాన్ని ఎక్కించిన నర్సు

కర్నూలులో నిర్ఘాంతపోయే ఘటన

3





## మూనాళ్ల ముచ్చటవుతున్న మూడుముళ్ల బంధం

- ప్రియుడితో కలిసి ఫోర్న్ చూస్తూ
- వివాహేతర సంబంధాలతో ఛిద్రమవుతున్న కుటుంబాలు
- పెరుగుతున్న విడాకుల కేసులు
- వైవాహిక సంబంధాల వల్లే
- సోషల్ భూతంతో గ్రామాల్లోకి
- పిల్లల భవిష్యత్తును కాల రాస్తున్నాయి
- చట్టలేం చెబుతున్నాయి
- వివాహేతర సంబంధాలు
- వ్యక్తిగత వైఫల్యమా, సామాజిక నేరమా?

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మూనాళ్ల ముచ్చటవుతున్న మూడుముళ్ల బంధం

**ప్రియుడితో కలిసి ఫోర్న్ చూస్తూ**

**వివాహేతర సంబంధాలతో ఛిద్రమవుతున్న కుటుంబాలు**

**పెరుగుతున్న విడాకుల కేసులు**

**వైవాహిక సంబంధాల వల్లే**

**సోషల్ భూతంతో గ్రామాల్లోకి**

**పిల్లల భవిష్యత్తును కాల రాస్తున్నాయి**

**చట్టలేం చెబుతున్నాయి**

**వివాహేతర సంబంధాలు: వ్యక్తిగత వైఫల్యమా, సామాజిక నేరమా?**



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ప్రియుడితో కలిసి భర్తను చంపి శవం పక్కనే పోర్న్ ఫిలిమ్స్ చూస్తూ... మూడు గంటలు గడిపిన మహిళ, వైవాహిక జీవితానికి అడ్డు వస్తున్నాడనో, మానసిక క్షోభకు గురిచేస్తున్నాడనో ఇటీవలి కాలంలో వివాహేతర సంబంధాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. మానవ సంబంధాలు మంట గలిసి పోతున్నాయి. కుటుంబ వ్యవస్థ కుప్పకూలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎదిగిన పిల్లలున్నప్పటికీ శారీరక సౌఖ్యం కోసం ఈరకమైన తెగింపునకు అనేక మంది పాల్పడుతున్నారు. తమ అక్రమ సంబంధాలకు అడ్డు వస్తున్నారన్న కారణంతో భర్తల్ని, భార్యల్ని కిరాతకంగా హత్య చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత నైతిక వైఫల్యం మాత్రమే కాకుండా ఒక సామాజిక సంక్షోభంగా మారుతోంది. ఎదో ఒక మూలన భార్యను భర్త, భర్తను భర్త చంపిన ఘటన వెలుగులోకి వస్తుంది. ఈ వైవాహిక బంధాలు పెట్రేగి ఎలాంటి పరిణామలకు దారి తీయనున్నాయో. ఎందుకు ఈ బంధాలన్నీ మూన్నాళ్ళ ముచ్చటగా మారుతున్నాయంటే కారణాలేంటనే నిపుణలు, సైకాలాజిస్ట్ లు చాలా విషయాలను ప్రస్థావించారు.

**ఇరవై ఏళ్ల క్రితం వివాహమయినా...**

రెండు రోజుల క్రితం గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం కు చెందిన శివనాగరాజుకి భార్య లక్ష్మీమాధురికి 2007 లో పెళ్లయింది. వీరికి మాధురి గతంలో విజయవాడలో ఒక సినిమా థియేటర్ లో టిక్కెట్ కౌంటర్ లో పనిచేసేది. ఆ సమయంలో సత్తెనప వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది. అయితే తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త శివనాగరాజును హతమార్చడానికి మాధురి ప్లాన్ చేసింది. ప్రియుడు గోపితో కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. చెవిలో రక్తం కనిపించడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. మృతదేహం వద్ద పోర్న్ వీడియోలు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు మాధురి,గోపిలను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేశారు.

**శిక్ష భయం లేదా? లేక శిక్షలపై నిర్లక్ష్యమా?**

రాష్ట్రంలో వివాహేతర సంబంధాల కారణంగా కుటుంబ కలహాలు, విడాకులు,నేరాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కోర్టులు, పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులే దీనికి నిదర్శనం.హత్య చేసిన తర్వాత శిక్ష తప్పదన్న విషయం తెలిసినా, నిందితుల్లో భయం కనిపించడంలేదు. ఏ శిక్షలు పడిన తొందర్లోనే చట్టం నుంచి తప్పించుకోగలమన్న ధైర్యం, విచారణ ప్రక్రియపై నిర్లక్ష్య ధోరణి, ఇవన్నీ కలిసి నేరాలకు ప్రోత్సాహకారకాలుగా మారుతున్నాయనే చెబుతున్నారు.

**25 శాతం పెరిగిన విడాకుల కేసులు..**

2021 నుంచి 2025 మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన విడాకుల కేసులు గణనీయంగా పెరిగాయి. ఈ కాల పరిధిలో దాదాపు 3000 వేల వరకు కేసులు నమోదు అయ్యాయి. అందులో సుమారు 60 శాతం కేసులు వివాహేతర సంబంధాల కారణంగానే వస్తున్నాయని, గతంతో పోలిస్తే విడాకుల సంఖ్య 20 నుంచి 25 శాతం వరకు పెరిగినట్లు న్యాయ నిపుణులు చెబుతున్నారు. మొదట అనుమానం, ఆపై గొడవలు,చివరకు విడాకులు లేదా నేరాల వరకు వెళ్లే పరిస్థితి నెలకొంటోందని అంటున్నారు.

**పట్టణాలకే కాదు.. గ్రామాలకూ విస్తరణ**

ఇప్పటివరకు పట్టణాలకే పరిమితమని, తప్పు చేస్తే చూసి పట్టించుకునే వారు ఎవరు లేరని భావించిన ఈ సమస్య గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తోంది. స్మార్ట్‌ఫోన్లు,సోషల్ మీడియా, వెబ్ సిరీస్ లు,చాట్ యాప్స్ లతో అక్రమ సంబంధాలకు ఆకర్షితులవుతున్నారని పేర్కొంటున్నారు.

**ఛిద్రమవుతున్న పిల్లల భవిష్యత్తు**

భర్త–భార్యల మధ్య కలహాల ప్రభావం ఎక్కువగా పిల్లలను ఒత్తిడికి గురించేస్తుంది. మానసిక ఒత్తిడి, చదువులో వెనుకబాటు, భావోద్వేగ అస్థిరత, క్రూరత్వం, వంటి సమస్యలు పిల్లల్లో కనిపిస్తున్నాయని బాలల మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇలాంటి సంఘటనలు పిల్లల భవిష్యత్తును ఛిద్రం చేస్తున్నాయని చెబుతున్నారు.

**మానసిక, ఆర్థిక నష్టం**

వివాహేతర సంబంధాల వల్ల మహిళలు మానసికంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పురుషులు క్రిమినల్ కేసులు, సామాజిక అవమానం, కుటుంబ బాధ్యతల నుంచి దూరమయ్యే పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని అరికట్టాలంటే కుటుంబ కౌన్సిలింగ్, వివాహానికి ముందుతరువాత అవగాహన కార్యక్రమాలు, కుటుంబ పెద్దల జోక్యం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. సమస్యను తొలిదశలోనే పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కుటుంబ వ్యవస్థ బలహీనపడితే సమాజం మొత్తం కుదేలవుతుందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# అనర్హుల చేతిలో ఆత్మగౌరవ జెండా

మొదటి పేజీ తరువాయి

దినోత్సవాన్ని జరుపుకోవాల్సి ఉంటుండగా మహాత్మా గాంధీని చంపిన మనిషిని జ్ఞాపకం చేసుకుని గర్వపడే రోజుల్లోనికి దిగజారడం భారతదేశ గౌరవ ఎటు పోతుందో దేశంలో మేధావులు ఆలోచించలేకపో తున్నారన్నారు.దేశంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై దేశ అత్యున్నత విచారణ సంస్థ కాగ్ నివేదికల రూపంలో సిద్ధపరుస్తున్నప్పటికిని విచారణ చర్యలు మాత్రం చేపట్టకుండా మరుగున పడేస్తుండడం దేశ రాజకీయాల్లో గొప్పతనంగా మారిపోతుందన్నారు. గంగానది శుద్దీకరణకు 22 వేల 5 వందల కోట్ల రూపాయలు అధికారికంగా ఖర్చు చేయబడగా అందులో 18,400 కోట్లు ఖర్చు చేసి మిగిలిన 6,500 కోట్ల నుండి సుమారు 7000 కోట్ల వరకు విలువైన సొమ్ము ఎటు దారి మళ్లించబడినదో ఇప్పటికీ అంత చిక్కడం లేదన్నారు.స్వయంగా దేశ అత్యున్నత విచారణ సంస్థ కాగ్ నివేదికకే దిక్కు లేకుండా పోతుందన్నారు. పైగా కలుషిత నీరుతో ప్రజలు రోగాల బారిన పడుతుండగా మోడీ సర్కార్ పట్టింపు లేని విధంగా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిందన్నారు.గణతంత్ర దినోత్సవం అనగానే మనకు మొట్టమొదటిగా గుర్తుకొచ్చేది భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేస్తూ దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోనికి రావాలన్నా పరిపాలనను కొనసాగించాలన్న కట్టుదిట్టమైన భద్రతా నియమాలను రచించి దేశాన్ని రక్షణ వలయంలో పెట్టిన భారత రాజ్యాంగంపై నేడు జరుగుతున్న వికృతమైన దాడులు ఏమిటో దేశ ప్రజలు గమనించలేకపోతున్నారన్నారు. దేశం నాశనం కావాలని కోరుకునే వాళ్లే దేశభక్తులుగా చలామణి అవ్వాల్సిన దుర్మార్గపు పరిస్థితులు దేశవ్యాప్తంగా చెలరేగిపోతున్నాయి అన్నారు. రాజ్యాంగానికి లోబడి గణతంత్ర దినోత్సవానికి లోబడి ప్రజల మేలు కోరుకునే రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అధికారాలతో సంబంధంలేని ప్రతి ఒక్కరు జాతీయ జెండాను ఎగరవేసే అర్హతలు కలిగి ఉంటారన్నారు. గౌరవప్రదమైన దుస్తులు ధరించి జాతీయ జెండాను గుండెల్లో పెట్టుకొని పూజిస్తామనే రీతిలో జాతీయ జెండాను ఎగరవేయడం ముమ్మాటికి తప్పన్నారు.దేశంలో నేడు ప్రజలకు ఎక్కడలేని హామీలు ఇవ్వబడతాయని వాటిని సాయంత్రంలోపు మర్చిపోయి కక్షలు కుళ్ళు కుతంత్రాలు సమాజంపై యధావిదంగా దాడులు చేసే విధానాలను కొనసాగించడం గొప్పతనంగా భావిస్తారు అన్నారు.ఎవరైతే నిజాయితీని తప్పి, నీతిని మరుగున చేస్తూ జాతీయ జెండాను ఎగురవేస్తారో వారిని దేశ ఆత్మగౌరవం తప్పకుండా దెబ్బతిస్తుందన్నారు.కొంతమంది అధికారంతో విర్రవీగడం కొంతమంది రాజకీయ పాలకులుగా విర్రవీగడం,ఇంకొంతమంది క్రిమినల్ నేర చరిత్రలతో కలిగిన జీవితాలను మినహాయిస్తే గణతంత్ర దినోత్సవానికి గౌరవప్రదమైన విలువలను ఇస్తూ వాటికి కట్టుబడి ఉందామనే నిజాయితీ మాత్రం ఏ ఒక్కరిలో కనిపించడం లేదన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడుల మధ్య గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం పచ్చి మోసంతో పాటు మూర్ఖత్వపు ఆలోచన అన్నారు.దేశ గౌరవానికి కట్టుబడి భారత రాజ్యాంగానికి లోబడి జీవించిన ప్రతి వ్యక్తి ఆత్మగౌరంలో ఎంతో శక్తివంతులని వాళ్ళని మించిన శక్తి ఎంత పెద్ద నాయకునికైనా ఎంత పెద్ద ప్రభుత్వ అధికారికైనా ఉండవు అన్నది పచ్చి నిజం అన్నారు.అసమర్థుల చేతిలో అవమాన పడుతూ ఎగురవేయబడుతున్న జాతీయ జెండాను జాతీయ గౌరవాన్ని జాతీయ మూలాలను జాతీయ సంస్కృతులను కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని 40 కోట్ల యువతదేనన్నారు.భారత రాజ్యాంగానికి లోబడి త్రివర్ణ పతాకాన్ని తనివి తీర గౌరవించుకుందామంటూ పిలుపునిచ్చారు.

# పాట ఒక ప్రశ్న స్వరం ఒక పోరాటం

**గ్రామీణ గుండె నుంచి జనగుండెల దాకా పెరుముల సరస్వతి**

**కొమురం బీం ఆసిఫాబాద్ జిల్లా (జైభీమ్ న్యూస్) జనవరి 25**

నేటి సమాజంలో మాటలు మూగబోయిన చోట పాట మాట్లాడుతుంది.భయాలు బంధించిన చోట స్వరం తిరుగుబాటు చేస్తుంది. అలాంటి స్వరానికి చిరునామాగా మారుతోంది పెరుముల సరస్వతి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఈ యువ గాయని తన గొంతుతో సమాజాన్ని ప్రశ్నిస్తూ, తన పాటలతో ప్రజలను చలింపజేస్తూ ముందుకు సాగుతోంది.

**వ్యవసాయ కుటుంబం నుంచి కళా ప్రయాణం**

వ్యవసాయమే జీవనాధారం అయిన మల్లయ్య బాలింగమ్మ దంపతుల కుమార్తె సరస్వతి. పొలం పనులు, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఇబ్బందుల మధ్యే ఆమె బాల్యం గడిచింది. కానీ ఆ కష్టాలే ఆమెకు బలం అయ్యాయి.చిన్నతనం నుంచే పల్లె పాటలు, జానపద గీతాలు, మహిళా గీతాలపై ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తే నేడు ఒక స్పష్టమైన లక్ష్యంగా మారింది.

**ఆడపిల్లలపై అన్యాయాలకు ఎదురుగళం**

ఆడపిల్లలపై జరుగుతున్న దాడులు, అణచివేత, వివక్షలను చూసి మౌనంగా ఉండలేకపోయింది.అందుకే ఆమె పాటలు ప్రశ్నిస్తాయిడసమాజాన్ని నిలదీస్తాయి ఆడపిల్లల్లో ధైర్యం నింపుతాయి ఆమె పాడే ప్రతి పాట ఒక హెచ్చరిక ఒక చైతన్యం ఒక ఉద్యమం

**విప్లవ గీతాల్లో ధైర్య స్వరం**

విప్లవ గీతాలు పాడటం అంటే సామాజిక బాధ్యత తీసుకోవడం. అన్యాయానికి ఎదురు నిలబడటం.ప్రజల పక్షాన నిలవడం. సరస్వతి ఆ బాధ్యతను భుజాన వేసుకుంది. ప్రజా సమస్యలపై, హక్కుల పోరాటాలపై ఆమె పాడే గీతాలు ప్రజల్లో చైతన్యం రేపుతున్నాయి.

**ఫోక్ పాటల్లో పల్లె జీవితం**

ఫోక్ పాటలంటే పల్లె జీవన చిత్రణ.రైతు కష్టం, మహిళా జీవితం, పండుగల ఆనందం అన్నీ ఆమె స్వరంలో స్పష్టంగా కనిపిస్తాయి.ఆమె పాటల్లో మట్టివాసన ఉంటుంది నిజం ఉంటుంది.

**మహిళల పాటలు మహిళల జీవితానికి అద్దం**

మహిళల పాటల్లో మహిళల బాధ, పోరాటం, ఆశలు ప్రతిఫలిస్తాయి.ఒక మహిళగా ఆమె అనుభవించిన కష్టాలే ఆమె పాటలకు ప్రాణం పోస్తాయి.ఈ పాటలు మహిళలకు అండగా నిలుస్తాయి.

**అమ్మ నాన్నలపై పాటలు హృదయాన్ని కదిలించే స్వరం**

అమ్మ, నాన్నలపై ఆమె పాడే పాటలు వినేవారి కన్నీళ్లు తుడుస్తాయి.తల్లిదండ్రుల త్యాగం, ప్రేమ, జీవిత పోరాటం అన్నీ ఒక్క పాటలో కనిపిస్తాయి.

**యూట్యూబ్ నుంచి ప్రజా వేదికల వరకు**

ఇప్పటివరకు యూట్యూబ్ ఛానళ్లలో 10కు పైగా పాటలు పాడి తన ప్రతిభను విస్తృత ప్రేక్షకులకు చేరవేసింది.అలాగే ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కళాబృందంతో కలిసి ప్రచార పాటలు పాడుతూ, ప్రజల మధ్య తిరిగి ప్రజా సమస్యలను స్వరంగా మలిచింది.

**ఆరు సంవత్సరాల కఠిన ప్రయాణం**

ఈ రంగంలోకి వచ్చి ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ ప్రయాణంలో కష్టాలు ఎన్నో అవకాశాలు కొద్ది కానీ సంకల్పం మాత్రం గట్టి పడిపోయినా లేచింది నిరాశ వచ్చినా ముందుకు నడిచింది తన స్వరాన్ని వదల్లేదు

**ఈరోజు ఆమె ఎవరు? ఈరోజు పెరుముల సరస్వతి**

కేవలం ఒక గాయని కాదు. ఆమె గ్రామీణ మహిళల స్వరం ఆడపిల్లల ధైర్యం ప్రజా సమస్యల పాట సంస్కృతి పరిరక్షకురాలు ఇలాంటి కళాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజానిదే. ప్రభుత్వాలు, కళా సంస్థలు, మీడియా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. పెరుముల సరస్వతి స్వరం ఇంకా ఎన్నో వేదికలపై వినిపించాలి. ఇంకా ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోయాలి.ఇంకా ఎన్నో ఆడపిల్లలకు ఆశగా నిలవాలి. పాట ఆమె బలండస్వరమే ఆమె ఆయుధం పోరాటమే ఆమె ప్రయాణం.

# నటి మాధవిలతపై సాయి భక్తుల ఐక్యవేదిక ఫిర్యాదు

**షిరిడి సాయి బాబాపై మాధవిలత అనుచిత వ్యాఖ్యలు చేసిందన్న ఐక్య వేదిక**

**తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు ఫిర్యాదు**

**మాధవిలత తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్న రామచందర్ రావు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సినీనటి, ఏపీ బీజేపీ నేత మాధవిలతపై షిరిడి సాయి భక్తుల ఐక్య వేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు ఐక్య వేదిక ఫిర్యాదు చేసింది. సాయి బాబాపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చర్యలు తీసుకోవాలని ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ అంశంపై రామచందర్ రావు స్పందిస్తూ.. షిరిడి సాయి బాబాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, భక్తుల మనోభావాలు దెబ్బతీయడం తగదని అన్నారు. ఆమె సాయి బాబాపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మాధవిలత తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలని, ఇలాంటి వ్యాఖ్యలకు బీజేపీ మద్దతు ఉండదని, పార్టీ ఏకీభవించదని స్పష్టంగా తెలిపారు. ఇదే సందర్భంగా షిరిడి సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ఐక్య వేదిక హెచ్చరికలు జారీ చేసింది. వేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ మాట్లాడుతూ.. సాయి బాబాపై లేనిపోని మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. సాయి బాబాపై జరుగుతున్న దుష్ప్రచారం సరైంది కాదని, సాయి బాబా ఆలయంలో జరిగేవన్నీ హిందూ సంప్రదాయ పూజలేనని, ఇతర పూజలు కాదని స్పష్టం చేశారు. హిందువులను విడదీసే కుట్రలు చేయొద్దని, సాయి బాబాను, ఆయన భక్తులను హేళన చేయవద్దని కోరారు. హిందూ ధర్మాన్ని కూల్చే ప్రయత్నాలు తగవని హెచ్చరించారు. హిందూ సమాజాన్ని చీల్చేందుకు కొంత మందికి నిధులు అందుతున్నాయా ? అంటూ ప్రశ్నించారు. సాయి భక్తులు సహనంతో ఉన్నారని, ఆ సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. కట్టర్ హిందువులు సాయి భక్తులేనని స్పష్టం చేశారు. సాయి బాబాను హేళన చేసిన ఘటనల్లో ఇప్పటికే 14 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మాధవిలత, భరత్ వర్మ, లలిత్ కుమార్‌లు ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్నారని ఆరోపించారు. ఈ అంశంపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ప్రస్తుతం సహనంతో ఉన్నామని, రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయవద్దని సాయి భక్తుల ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది.



# ప్రియుడు దక్కలేదని.. హెచ్ఐవీ ఇంజెక్షన్!

**అతని భార్యకు ప్రాణాంతక రక్తాన్ని ఎక్కించిన నర్సు**
**కర్నూలులో నిర్ఘాంతపోయే ఘటన**

**(జై భీమ్ న్యూస్ కర్నూల్)**

తెలంగాణ రాష్ట్రం ఇల్లెందులో జరిగిన యధార్థ సంఘటన ఆధారంగా ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా వచ్చింది. తనకు నచ్చని వ్యక్తిని ప్రేమించిందన్న కోపంతో హెచ్ఐవీ పాజిటివ్ రక్తాన్ని కన్న కుమార్తెకు తండ్రి ఇంజెక్షన్ చేయడం ఆ సినిమా ప్రధాన ఇతివృత్తం. సరిగ్గా అలాంటి సంఘటనే ఒకటి కర్నూలు జిల్లాలో ఇటీవల జరిగింది. అయితే ఇక్కడ ఇంజక్షన్ చేసిన వ్యక్తి తండ్రి కాదు. అసూయతో రగిలిపోయిన ఓ మహిళ ఈ ఘోరానికి పాల్పడింది. తాను ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుందనే అక్కసుతో సాటి మహిళకు హెచ్ఐవీ రక్తాన్ని ఇంజెక్షన్ చేసింది. సభ్య సమాజం నిర్ఘాంతపోయేలా ఉన్న ఆ ఘటనకు సంబంధించిన వివరాలను శనివారం సాయంత్రం కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 9వ తేదీన మధ్యాహ్న సమయంలో మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళా డాక్టర్ స్కూటీపై ఇంటికి వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి ఢీకొట్టారు. ఆ డాక్టర్ కిందపడిపోవడంతో అక్కడే ఉన్న ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి సాయం చేస్తున్నట్లు నటించి ఆటో ఎక్కిస్తామని చెప్పి ఆ సమయంలో ఆ మహిళా డాక్టర్‌కు ఓ ఇంజక్షన్ చేశారు. ఆ మహిళా డాక్టర్ గట్టిగా కేకలు వేయగా, వారు అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే ఆ వైద్యురాలు భర్తకు సమాచారం ఇచ్చింది. తనపై విష ప్రయోగం జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు, సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా ఆ సమయంలో నలుగురు నిందితులు అక్కడ ఉన్నట్లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. బీచుపల్లి బోయ వసుంధర అలియాస్ వేదవతి (కర్నూలు), కొంగె జ్యోతి (ఆదోని), భూమా జశ్వంత్ (మంత్రాలయం), భూమా శృతి (మంత్రాలయం)లను నిందితులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో వసుంధర అనే మహిళ నర్సుగా పని చేస్తోంది. ఆమె గతంలో ఓ డాక్టర్‌ను ప్రేమించింది. అయితే ఆ డాక్టర్ వసుంధరను కాదని వైద్యురాలిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో తన ప్రియుడి భార్యపై వసుంధర ద్వేషం పెంచుకుంది. ఆ వైద్యురాలికి హెచ్ఐవీ ఇంజెక్షన్ చేయాలని ప్లాన్ వేసింది. ఇందుకు ఆమె ఇతర నిందితుల సహకారం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెచ్ఐవీ పేషెంట్ల నుంచి ఇతర నర్సుల సహకారంతో హెచ్ఐవీ వైరస్‌తో కూడిన రక్తాన్ని సేకరించింది. ఆ రక్తాన్ని సదరు వైద్యురాలిపై ఇంజెక్షన్ రూపంలో ప్రయోగించింది. నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.



# మానవ సమాజ వికాసానికి విలువైన వనరు విద్య







**సోషలిస్టు సమాజం ద్వారానే విద్య సామాజికీకరణ సాధ్యం**
**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు**

**ఖమ్మం, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

దేశంలో కుల, మత, ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా మానవ సమాజ వికాసానికి విలువైన వనరుగా విద్య ఉపయోగపడాలంటే, అది సోషలిస్టు సమాజం ద్వారానే సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు మూడవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యా గోష్టిలో "విద్యారంగం సంక్షోభం" అనే అంశంపై ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, "జాతీయఅంతర్జాతీయ పరిస్థితులు విద్యార్థుల కర్తవ్యాలు" అనే అంశంపై సామాజిక వేత్త డి. పాపారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్య ద్వారా ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, మానవీయ నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. విద్యార్థుల విజ్ఞానం సమాజ అవసరాలను తీర్చేదిగా ఉండాలని పేర్కొన్నారు. విద్యారంగంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా సామాజిక, ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయని విమర్శించారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దృక్పథంతో పోరాడాల్సిన బాధ్యత విద్యార్థులు, యువతపై ఉందని పిలుపునిచ్చారు. సామాజిక వేత్త డి. పాపారావు మాట్లాడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేకతను కలిగి ఉండటమే నిజమైన దేశభక్తి అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిందని తీవ్రంగా విమర్శించారు. ధరల పెరుగుదల వంటి సమస్యల నుంచి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని తెలిపారు. అనంతరం పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. "ప్రణాళిక నిబంధనావళి"ని రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు ప్రవేశపెట్టగా, మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ఎం. నరేందర్, ఎస్. రాకేష్, సహాయ కార్యదర్శులు ఎం. సాయి, కర్క గణేష్, జి. సురేష్, వి. వెంకటేష్, రాష్ట్ర నాయకులు బి. అజయ్, అలవాల నరేష్, టి. లక్ష్మణ్, ఎల్. అనిల్, అంగిడి కుమార్, మునిగేల శివప్రసాద్, అషూర్, వి. కావ్య, దీక్షిత, గుమ్మడి చైతన్య, పి. అనూష, సీతారాం, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 43 మందితో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. తదనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించింది.

# జాతీయ ఓటరు దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి పునాది




**ఓటు హక్కు: ప్రజాస్వామ్యానికి ప్రాణం**

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ప్రజాస్వామ్యం అంటే కేవలం ప్రభుత్వ వ్యవస్థ మాత్రమే కాదు. ప్రతి పౌరుడికి సమానమైన రాజకీయ హక్కులు కల్పించడమే నిజమైన ప్రజాస్వామ్యం. అందులో అత్యంత కీలకమైనది ఓటు హక్కు. ఈ హక్కు ద్వారా ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే అధికారం పొందుతారు. భారతదేశంలో ఈ ఓటు హక్కు అన్ని వర్గాలకు సమానంగా అందిందంటే, దానికి ప్రధాన కారణం డా. బీ.ఆర్. అంబేద్కర్ గారి దృఢమైన దృష్టి, నిరంతర పోరాటం.లి

**యూనివర్సల్ అడల్ట్ ఫ్రాంచైజ్ అంబేద్కర్ గారి చారిత్రక ఆలోచన**

బ్రిటిష్ పాలన కాలంలో ఓటు హక్కు అన్నది సంపద, ఆస్తి, పన్ను చెల్లింపు, అక్షరాస్యత వంటి అర్హతలతో ముడిపడి ఉండేది. సామాన్య ప్రజలు, శ్రామికులు, దళితులు, మహిళలు రాజకీయ వ్యవస్థకు పూర్తిగా దూరంగా ఉంచబడేవారు. ఈ అన్యాయ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన తొలి భారతీయ ఆలోచకుల్లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ముఖ్యులు. సౌత్‌బరో కమిషన్ (సౌత్ బోరఫ్ కమిటీ 1919) ముందు ఆయన సమర్పించిన వినతిపత్రంలో, "లింగం, కులం, మతం, ఆస్తి, విద్య అనే భేదాలు లేకుండా ప్రతి పెద్దవయసు భారతీయుడికి ఓటు హక్కు కల్పించాలి" అని స్పష్టంగా డిమాండ్ చేశారు. ఇది భారతదేశంలో యూనివర్సల్ అడల్ట్ ఫ్రాంచైజ్ కోసం చేసిన మొదటి శాస్త్రీయ, రాజకీయ విన్నపంగా చరిత్రలో నిలిచింది.లి

**రాజ్యాంగం ద్వారా సమాన ఓటు హక్కు**

భారత రాజ్యాంగ రూపకల్పన సమయంలో డా. అంబేద్కర్ గారు ఈ సూత్రాన్ని రాజ్యాంగంలో మౌలికంగా పొందుపరచేందుకు తీవ్రంగా శ్రమించారు. ఆయన దృష్టిలో రాజకీయ ప్రజాస్వామ్యం నిలవాలంటే, ముందుగా సామాజిక ప్రజాస్వామ్యం అవసరం. ఆ సమయంలో కొందరు నాయకులు, ముఖ్యంగా "దేశం అక్షరాస్యతలో వెనుకబడి ఉంది" అనే కారణంతో పరిమిత ఓటు హక్కును సమర్థించారు. ఈ సందర్భంలో బాబాసాహెబ్ గారు వల్లభాయ్ పటేల్ వంటి ప్రముఖ నాయకులతో కూడా తీవ్ర అభిప్రాయ భేదాలను ఎదుర్కొన్నారు. అయినా వెనక్కి తగ్గకుండా, ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కల్పించాల్సిందే అనే సిద్ధాంతాన్ని గట్టిగా నిలబెట్టారు.లి




**భారతీయ మహిళలకు ఓటు హక్కు ఒక విప్లవాత్మక మార్పు**

ఈ రోజు భారతదేశంలోని ప్రతి మహిళ ఓటు హక్కును వినియోగించుకుంటోంది. ఇది సహజంగా వచ్చిన హక్కు కాదు; ఇది ఒక చారిత్రక పోరాట ఫలితం. స్వాతంత్ర్యం ముందువరకు భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక దేశాల్లో కూడా మహిళలకు ఓటు హక్కు ఉండేది కాదు. ఓటు హక్కు అనేది "పురుషుల రాజకీయ హక్కు"గా మాత్రమే భావించబడేది. డా. అంబేద్కర్ గారు మాత్రం మహిళాపురుష సమానత్వాన్ని రాజ్యాంగంలో మౌలికంగా ప్రతిష్ఠించారు. అందువల్లే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన వెంటనే భారతీయ మహిళలకు సంపూర్ణ ఓటు హక్కు లభించింది. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత సమగ్ర ప్రజాస్వామ్యంగా నిలిపింది.లి

**నేషనల్ ఓటర్స్ డే హక్కుతో పాటు బాధ్యత**

ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశం ఒక్కటే – ఓటు హక్కు విలువను గుర్తు చేయడం, యువతలో ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించడం. ఓటు హక్కు కేవలం హక్కే కాదు, అది ఒక సామాజిక బాధ్యత. డా. అంబేద్కర్ గారు ఇచ్చిన ఈ హక్కును సజాగ్రత్తగా, వివేకంతో వినియోగించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుంది. ఈ రోజు మనం స్వేచ్ఛగా ఓటు వేస్తున్నామంటే, అది సహజంగా వచ్చిన వ్యవస్థ కాదు. అది డా. బీ.ఆర్. అంబేద్కర్ గారి దూరదృష్టి, ధైర్యం, ప్రజాస్వామ్యంపై ఉన్న అపార విశ్వాసం వల్ల సాధ్యమైంది. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా, ఆ మహానుభావుడి సేవలను స్మరించుకుంటూ – మన ఓటు హక్కును గౌరవిద్దాం, బాధ్యతతో వినియోగిద్దాం. జాతీయ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు

**జై భీమ్ సంస్థల ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

## పాలకుర్తి సోమేశ్వర కళ్యాణ మండపాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన "సొమ్మొకరిది సోకొకరిది" అన్న చందంగా సాగుతోందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తన కృషితో జిల్లాలో ఎక్కడా లేని విధంగా దాదాపు రూ.8 కోట్ల 99 లక్షల వ్యయంతో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని నిర్మించామని తెలిపారు. అయితే ఆ నిర్మాణానికి సంబంధించిన తన పేరుతో ఉన్న శిలాఫలకాన్ని కనిపించకుండా చేసి, ఈ మండపం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరైనట్టుగా ప్రారంభించడం హాస్యాస్పదమని అన్నారు. కళ్యాణ మండపం నిర్మించి రెండేళ్లు పూర్తవుతున్నా, కనీసం రంగులు వేసి ప్రారంభించడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తీరిక లేకుండా పోయిందని విమర్శించారు. పాలకుర్తి బీఆర్ఎస్ నాయకులు పలుమార్లు అధికారులను కళ్యాణ మండపం ప్రారంభించాలని కోరినా స్పందన లేదని తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఇదేదో కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించినట్టుగా ప్రచారం చేస్తూ ప్రారంభించడం విడ్డూరమని మండల పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీను, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లయ్యతో పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**ఎన్‌సీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**




**హన్మకొండ, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఆటానమస్), హనుమకొండలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన అవసరం, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని విధిగా ఓటరు నమోదు చేయించుకొని భవిష్యత్తులో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా తమ పౌర బాధ్యతను నెరవేర్చాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఓటు ద్వారా దేశ నిర్మాణంలో తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్స్ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సుహాసిని, ఎన్‌సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ డా. బండారి సువర్ణతో పాటు ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.

## బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు కేటీఆర్ లీగల్ నోటీసులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్ వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆల్ లీగల్ నోటీసులు పంపించారు. బీజేపీ నేతలకు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఇరువురు నేతలు కూడా బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. తనకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఉద్దేశపూర్వకంగానే వారు తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారని కేటీఆర్ తెలిపారు. రాజకీయాల కోసం వారు దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, అరవింద్‌లకు తన న్యాయవాదులతో నోటీసులను పంపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేటీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు ఆర్జించిందని, సెలబ్రిటీల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ నిన్న ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలను కేటీఆర్ కొట్టిపారేశారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తోందని, అయినప్పటికీ ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. ధర్మపురి అరవింద్ తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆయనకు పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు. డ్రగ్స్ సేవిస్తున్నారని, సరఫరా చేస్తున్నారని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

**ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి ఘన గుర్తింపు**






**వరంగల్, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ఆకర్షించేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాల అమలు, పర్యావరణ హిత చర్యలతో పాటు ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం పెంపొందించే పలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గాను ఈ అవార్డు వరంగల్ జిల్లాకు దక్కింది. ఈ చర్యల వల్ల జిల్లాలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో పాటు జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు. కలెక్టర్ డా. సత్య శారద నాయకత్వంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించడంపై జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలెక్టర్ డా. సత్య శారదకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టు ఎంపిక



**వరంగల్, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ (మెన్) టోర్నమెంట్202526లో పాల్గొనేందుకు కాకతీయ విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను మైసూరు లోని జేఎస్ఎస్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 3, 2026 వరకు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయ జట్టుకు వివిధ అనుబంధ కళాశాలలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన జట్టులో మొహమ్మద్ ఇబ్రహీం (కెప్టెన్ కిట్స్, వరంగల్)తో పాటు ఏ. దివిన్, కె. నెహిత్, జె. నిఖిల్, పి. నితిన్, ఎం. రోహిత్, టి. శశ్రీక్, మొహమ్మద్ అఫ్వాన్ షరీఫ్, షేక్ సైదులు, ఎం. శివరామ కృష్ణ, ఏ. వృషాంక్, ప్రద్యుమ్న ఖండేల్వాల్, రాచర్ల శ్రీచరణ్, ఎం. సిద్ధు నాయక్, చవాన్ పవన్ కుమార్, బి. శ్రీనివాస్ ఉన్నారు. ఈ క్రికెట్ జట్టుకు వాగ్దేవి డిగ్రీ & పీజీ కళాశాల, హనుమకొండకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఎం.డి. అఫ్జల్ కోచ్ కమ్ మేనేజర్‌గా వ్యవహరించనున్నారని తెలిపారు. జట్టుకు విశ్వవిద్యాలయ అధికారులు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పోటీల్లో మంచి ప్రదర్శన కనబరచి విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఏపీలో ఆ భూములకు మార్కెట్ ధరలు పెంపు.. ఫిబ్రవరి 1 నుంచి అమలు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఏపీలోని పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను పెంచుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూముల విలువలను 10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ధరలు రాబోయే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంతో పాటు అధికారిక విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను 5 నుంచి 10 శాతం వరకు సవరించారు. అయితే, ఈసారి పెంపును కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయడం గమనార్హం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొన్నిచోట్ల అశాస్త్రీయంగా ధరలు పెంచారనే విమర్శల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రాంతాల్లో ధరలను తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేసింది. తాజాగా మళ్లీ పట్టణ ప్రాంతాల్లో ధరలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీలు ఈ విలువల సవరణను ఖరారు చేస్తాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రోడ్ల కనెక్టివిటీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ పెంపు ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సవరించిన ధరల వివరాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. 202425 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ. 8,843 కోట్ల ఆదాయం రాగా, 202526 సంవత్సరానికి గాను రూ. 11,221 కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇప్పటికే ఈ లక్ష్యంలో జనవరి 9 నాటికి రూ. 8,391 కోట్లు వసూలు కావడం విశేషం. తాజా పెంపుతో ప్రభుత్వ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.

# హైద్వా 14వ జాతీయ మహిళా సంఘం మహాసభల ప్రారంభ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**మహిళలకు సమగ్ర రక్షణ చట్టం తీసుకురావాలి**
**సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ డిమాండ్**



**హన్మకొండ, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ ఆర్టీసీ గ్రౌండ్‌లో జరగనున్న హైద్వా 14వ జాతీయ మహిళా సంఘం మహాసభల ప్రారంభ బహిరంగ సభను మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండ సౌత్ మండలంలో మహిళా సంఘం 14వ జాతీయ మహాసభల కార్యక్రమానికి సంబంధించిన ప్రచార బస్సును జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు మరింత పెరిగాయని విమర్శించారు. నిర్భయ, దిశ వంటి చట్టాలు తీసుకొచ్చినప్పటికీ పాలక వర్గాల వైఫల్యాల కారణంగా మహిళలపై కులం, మతం, ప్రాంతం పేరుతో వివిధ రూపాల్లో వివక్షతో పాటు అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. దేశంలో ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళపై ఏదో ఒక రూపంలో దాడి జరుగుతుందనేది తీవ్ర ఆందోళనకర విషయమని అన్నారు. మహిళలకు చట్టసభలలో, ఉద్యోగాలలో అవకాశాలు కల్పిస్తామని చెప్పే మోడీ ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించడంలో, అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ, వారికి సమాన హక్కులు కల్పించకుండా ఇంకా "మహిళ అంటే ఇంటికే పరిమితం" అనే దృక్పథం కొనసాగుతుండటం ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళా సమస్యలపై నిరంతరం ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తూ, మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా అవగాహనతో అభివృద్ధి చెందితేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. మహిళల పోరాటాలకు సంపూర్ణ మద్దతుగా సీపీఐ(ఎం) పార్టీ నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మండవ రాజు రమాదేవి, నాయకురాలు సాంబరాజు శ్వేత, ఎండి రజియా, నేతగాని భారతి, విమల, రజియా, రమాదేవి, స్రవంతి, దూడపాక రాజేందర్, సప్పిడి మనోహర్, రేణిగుంట్ల చందర్, అనిల్, యేసు, సంపత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పోటీ బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి



**హన్మకొండ, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎఫ్ఎల్) భాగస్వామ్య పక్షాలతో కలిసి పోటీ చేయనున్నట్లు బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి ప్రకటించారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ 7వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, నీల రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాస్ సావిత్రి మాట్లాడుతూ, తెలంగాణలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఎల్ఎఫ్ భాగస్వామ్య పక్షాలు అయిన ఎంసీపీఐ (యు), బీఎల్పీ, బీసీపీ, ఎంబీటీ తదితర పార్టీలతో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతామని తెలిపారు. "వృత్తితో ఏర్పడిన కులాలే నేడు బహుజనులు. ఉత్పత్తిలో దోపిడీకి గురవుతున్న వర్గాలే బహుజన వర్గాలు. ఆ బహుజన వర్గాలే అధికారంలోకి రావాలి" అని ఆమె పిలుపునిచ్చారు. దేశంలో మెజారిటీ ప్రజలు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కొద్దిమంది బనియా కులాల చేతిలో దోపిడీకి గురవుతున్నారని, దీనికి మూలకారణం కులవ్యవస్థేనని పేర్కొన్నారు. ఈ వ్యవస్థను నిర్మూలించాలంటే బహుజనుల ఐక్యత అవసరమని అన్నారు. ఆదిమ సమాజంలో లేని కులవ్యవస్థ వృత్తులు అభివృద్ధి చెందిన తర్వాత బలపడిందని, దానివల్ల కుల, లింగ, ఆర్థిక అసమానతలు పెరిగాయని తెలిపారు. సామాజిక అణచివేతకు గురవుతున్న బహుజన వర్గాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న వామపక్ష పార్టీలు ఒకే వేదికగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌లో ఐక్యమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. మారుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిస్టు పార్టీలు తమ వర్గపోరాట వ్యూహాలను నవీకరించుకోవాల్సిన అవసరం ఉందని, పూలేపేరియార్‌అంబేద్కర్‌ల ఆలోచనలను మార్క్సిజంతో సమ్మిళితం చేసి కులవర్గ జమిలి సిద్ధాంతాన్ని బలోపేతం చేయడం ద్వారానే మతోన్మాద ఫాసిస్టు బీజేపీని ఎదుర్కోవడం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బీజేపీఆర్ఎస్ఎస్‌లను ఎదుర్కొనే సిద్ధాంతం లేదని, ఆ సామర్థ్యం కేవలం కమ్యూనిస్టుఅంబేద్కర్ వాద శక్తులకే ఉందని మాస్ సావిత్రి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ రావు, ఇంద్రారెడ్డి, చీపురు ఓదయ్య, బీఎల్ఎఫ్ నాయకులు కునురూ వెంకటేశ్వర్లు, కర్ర సీతారాం రెడ్డి, మటేడ్ మొగిలి, అరూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్తూర్‌లో చన్నరాయస్వామి బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్న అరవింద లింబావలి దంపతులు

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**





బెంగళూరు నగరంలోని మహాదేవపుర నియోజకవర్గంలో వర్తూర్‌లో ఘనంగా జరిగిన శ్రీ చన్నరాయస్వామి బ్రహ్మరథోత్సవం ఘనంగా జరిగింది. మహాదేవపుర నియోజకవర్గ ఎమ్మెల్యే మంజుల అరవింద లింబావళి, మాజీ మంత్రి అరవింద లింబావళి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవుడికి ప్రత్యేక ప్రార్థనలు చేసి, వివిధ పుష్పాలంకరణలు చేశారు. 60 అడుగుల ఎత్తైన రథాన్ని వివిధ పుష్పాలు, పూలమాలలతో అలంకరించి, శ్రీ చన్నరాయస్వామిని రథంపై ప్రతిష్టించి వర్తూర్ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీర నృత్యం, బొమ్మల నృత్యం, తోలుబొమ్మల నృత్యం, తమటే మరియు మంగళ సంగీత బృందాలు రథాన్ని అలంకరించాయి. వర్తూర్, గుంజూరుపాళ్యం, సోరాహుణసే, వాలేపుర, బాలగేరెతో సహా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. తరలివచ్చిన భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నగర మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు పిల్లప్ప, రాష్ట్ర బీజేపీ పరిషత్ సభ్యుడు ఎల్.రాజేష్, వర్తూరు శ్రీధర్, మహేంద్ర మోదీ, రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి అగ్నిప్రమాదం..

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

**నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా**
**ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం**
**షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ**
**బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నిన్న నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ మాల్‌లో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టు ఎంపిక

**వరంగల్, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ (మెన్) టోర్నమెంట్202526లో పాల్గొనేందుకు కాకతీయ విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను మైసూరు లోని జేఎస్ఎస్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 3, 2026 వరకు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయ జట్టుకు వివిధ అనుబంధ కళాశాలలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన జట్టులో మొహమ్మద్ ఇబ్రహీం (కెప్టెన్ కిట్స్, వరంగల్)తో పాటు ఏ. దివిన్, కె. నెహిత్, జె. నిఖిల్, పి. నితిన్, ఎం. రోహిత్, టి. శశ్రీక్, మొహమ్మద్ అఫ్వాన్ షరీఫ్, షేక్ సైదులు, ఎం. శివరామ కృష్ణ, ఏ. వృషాంక్, ప్రద్యుమ్న ఖండేల్వాల్, రాచర్ల శ్రీచరణ్, ఎం. సిద్ధు నాయక్, చవాన్ పవన్ కుమార్, బి. శ్రీనివాస్ ఉన్నారు. ఈ క్రికెట్ జట్టుకు వాగ్దేవి డిగ్రీ & పీజీ కళాశాల, హనుమకొండకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఎం.డి. అఫ్జల్ కోచ్ కమ్ మేనేజర్‌గా వ్యవహరించనున్నారని తెలిపారు. జట్టుకు విశ్వవిద్యాలయ అధికారులు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పోటీల్లో మంచి ప్రదర్శన కనబరచి విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# విద్యయే సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి పాటు పడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని పున్నేల్ క్రాస్ రోడ్డు, సత్యం గార్డెన్స్ లో ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన స్పర్కులింగ్ సెలెబ్రేషన్స్ 2026 కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి రోజు ఉదయం తన తల్లి ఫోటో చూసి రోజును ప్రారంభిస్తానని తెలిపారు. జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా తల్లిదండ్రుల ఆశీర్వాదం, విలువలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్ సీసీ విద్యార్థులు అందించిన క్రమశిక్షణతో కూడిన స్వాగతానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తాను కూడా ఒకప్పుడు వెనుక బెంచి విద్యార్థినేనని, అయితే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతోనే జీవితంలో ముందుకు వచ్చానని విద్యార్థులకు వివరించారు. సినిమా హీరోలు, హీరోయిన్లు నిజమైన హీరోలు కాదని, తల్లిదండ్రులే మీ జీవితంలోని నిజమైన హీరోలు అని స్పష్టంగా అన్నారు. విద్యార్థులు మత్తు బానిసలు కావద్దని, చెడు అలవాట్లు జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. "మత్తును వదిలి మైదానంలోకి రండి" అంటూ యువతను క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మంచి దారిలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. తాను చిన్ననాటి నుంచి క్రీడలపై ఆసక్తితో ఇంటర్నేషనల్ హాకీ క్రీడాకారుడిగా ప్రాతినిధ్యం వహించానని, అనంతరం 1989 ఎస్ఐ బ్యాచ్‌లో చేరి, తొలి ఐపీఎస్ అధికారిగా పనిచేసి నేడు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగుతూ పోటీ పరీక్షల్లో ధైర్యంగా పాల్గొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ప్రోత్సహించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత ఆ రోజు స్కూల్‌లో ఏమి నేర్చుకున్నారు అని అడిగి తెలుసుకోవాలని, అలా చేస్తే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత సమాచారం పోస్ట్ చేయవద్దని, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు యువత డేటాను దుర్వినియోగం చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ గౌరు తిరుపతి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఐనవోలు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేపల్లి శివ శంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల పేర్లతో అవార్డులు ఇవ్వడం అభినందనీయం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**వరంగల్, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**




పలు రంగాలలో విశేష కృషి చేసిన ప్రతిభావంతులను గుర్తించి మహనీయుల పేర్లతో అవార్డులు ప్రధానం చేయడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సెమినార్ హాల్‌లో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ వంగాల శాంతికృష్ణ ఆచార్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సినీ కమెడియన్ ఆర్.ఎస్. నంద హాజరయ్యారు. ముందుగా నిర్వాహకులతో కలిసి అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి పేర్లతో జాతీయ పురస్కారాలు అందజేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం వెళ్తుందన్నారు. భవిష్యత్తులో తెలుగు వెలుగు సాహితీ వేదిక చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న కళాకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అవార్డులు బాధ్యతను పెంచుతాయని, పురస్కార గ్రహీతలు మరింత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సినీ కమెడియన్ ఆర్.ఎస్. నంద మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందడం గర్వకారణమన్నారు. అనంతరం పలువురు విశిష్ట వ్యక్తులకు జాతీయ పురస్కారాలు ప్రధానం చేయగా, నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ ఆచార్య, జాతీయ కార్యదర్శి డాక్టర్ వంగల మోహన్ రావు, యూత్ అధ్యక్షులు అద్దంకి నాగరాజు, నాగ మల్లేశ్వరి, అరుణ రెడ్డి, వేముల తిరుపతి రెడ్డి, బాణాల రాజు, జొనగాని యాదగిరి గౌడ్, గడ్డం వెంకన్న, తిరుణహరి నరేందర్, మానుపాటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేస్తాం: నటుడు సాగర్


**పెద్దపల్లి పట్టణంలో జనసేన పార్టీ సమావేశం**
**పాల్గొన్న ప్రచార కార్యదర్శి, నటుడు సాగర్**
**కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్న సాగర్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన పార్టీ నిర్ణయించిన విషయం తెలిసిందే. గత నెలలో తెలంగాణ జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. జనసేన పార్టీ పోటీకి సిద్ధం కావడంతో పలు రాజకీయ పార్టీల నాయకులు సైతం స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేయవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలో హరీశ్ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, నటుడు సాగర్ (ఆర్కే నాయుడు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లిలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరడం తథ్యమని అన్నారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణలో జనసేన జెండాను ఎగురవేసి ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.

## వందే మాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో పోటీలు విజయవంతం





**హన్మకొండ, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వందే మాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం నేడు సెనేట్ హాలులో "వందే మాతరం భారత గౌరవం" అనే అంశంపై వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయ స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో జరిగింది. తక్కువ సమయంలో సమాచారం అందినప్పటికీ, విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీల సందర్భంగా క్యాంపస్ అంతటా దేశభక్తి, జాతీయ చైతన్యంతో నిండిన వాతావరణం నెలకొంది. భారత జాతీయ గీతమైన వందే మాతరం యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతపై విద్యార్థులు తమ లోతైన అవగాహనను వ్యక్తపరచడం విశేషంగా నిలిచింది. జాతీయ వారసత్వాన్ని గౌరవించే విశ్వవిద్యాలయ సంకల్పాన్ని ఈ పోటీలు స్పష్టంగా ప్రతిబింబించాయి. ఈ పోటీల్లో విజేతలను రేపు జనవరి 26, 2026న నిర్వహించనున్న ఘనమైన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారికంగా ప్రకటించి బహుమతులు అందజేయనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఈ బహుమతి ప్రదాన కార్యక్రమం విశ్వవిద్యాలయ ప్రధాన జెండా ఆవిష్కరణ స్థలంలో గౌరవనీయ ఉపకులపతి, రిజిస్ట్రార్ సమక్షంలో జరగనుంది.

## జాతీయ ఓటర్ల దినోత్సవంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఘన విజయం



**హన్మకొండ, 25 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విశిష్ట ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ద్వితీయ సంవత్సరం ఐటీ విద్యార్థి పి. సాయికుందన్ ప్రథమ బహుమతిని, తృతీయ సంవత్సరం ఈసీఈ విద్యార్థి టి. కార్తిక్ ద్వితీయ బహుమతిని సాధించారు. అలాగే, చిత్రలేఖన పోటీల్లో తృతీయ సంవత్సరం ఈఈఈ విద్యార్థి ఏ. వినయ్ ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు జనవరి 25, 2026న హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై యువతలో అవగాహన పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయమని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ...

**ఇద్దరు మావోలు అరెస్ట్**
**దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ సాల్మన్, ఆయన భార్య అరెస్ట్**
**అచ్చంపేటకు వచ్చిన మావోయిస్టు దంపతులు**
**అరెస్ట్ చేసిన నాగర్ కర్నూలు పోలీసులు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లతో భారీగా దెబ్బతిన్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్, మిలిటరీ ఇన్ స్ట్రక్టర్ మీసాల సాల్మన్ అలియాస్ సంతోశ్ నాగరాజు, డీవీసీఎం అయిన ఆయన భార్యను నాగర్ కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. అచ్చంపేటకు వచ్చిన వీరు... మావోయిస్టు ఫ్రంట్ సంస్థల నేతల సాయంతో మావోయిస్టు కార్యకలాపాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మహబూబ్ నగర్, నల్లమల ప్రాంతాల్లో మావోయిస్టులకు సహకరిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సివిల్ లిబర్టీస్ కమిటీ జాయింట్ సెక్రటరీ జక్క బాలయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ కో-కన్వీనర్ ఎడ్ల అంబయ్య, మంశెట్టి యాదయ్య ఉన్నారు. ఎర్టిగా కారులో మన్ననూరు నుంచి అచ్చంపేటకు వెళుతున్న సమయంలో వీరిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem






# యాంకర్ శివజ్యోతి ప్రెగ్నెన్సీపై పుకార్లు

**తీవ్రంగా స్పందించిన శివజ్యోతి**
**త్వరలో తల్లి కాబోతున్న శివజ్యోతి**
**శివజ్యోతి సహజంగా గర్భం దాల్చలేదంటూ ప్రచారం**
**వేంకటేశ్వర స్వామి వ్రతం తర్వాత సహజంగా గర్భం దాల్చానన్న శివజ్యోతి**

బిగ్‌బాస్‌తో గుర్తింపు తెచ్చుకుని, యాంకర్‌గా మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న శివజ్యోతి త్వరలోనే తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. పెళ్లైన దాదాపు పదేళ్ల తర్వాత ఆమె గర్భం దాల్చడంతో అభిమానులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సంతోషకరమైన సమయంలోనే శివజ్యోతి ప్రెగ్నెన్సీపై సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు మొదలయ్యాయి. శివజ్యోతి సహజంగా గర్భం దాల్చలేదని, ఐవీఎఫ్ లేదా ఐయూఐ వంటి వైద్య పద్ధతుల ద్వారా తల్లి కాబోతున్నారని కొన్ని యూట్యూబ్ ఛానళ్లు థంబ్‌నెయిల్స్‌తో తప్పుడు ప్రచారం చేయడం మొదలుపెట్టాయి. ఈ వార్తలు ఆమె దృష్టికి వెళ్లడంతో శివజ్యోతి తీవ్రంగా స్పందించారు. తాజాగా ఓ వీడియో విడుదల చేసి అసలు నిజాన్ని వెల్లడించారు. తమకు పెళ్లై పదేళ్లు అయినా, వ్యక్తిగత కారణాల వల్ల 2023 వరకు పిల్లల గురించి ఆలోచించలేదని ఆమె స్పష్టం చేశారు. పిల్లల కోసం నిర్ణయం తీసుకున్న తర్వాత రెండున్నరేళ్ల పాటు అనేక ఆసుపత్రులు తిరిగామని, చెట్ల మందులు (మూలికా వైద్యం) వాడామని, దేవుడికి మొక్కులు మొక్కుకున్నామని తెలిపారు. చివరికి తిరుపతి వేంకటేశ్వర స్వామి వ్రతం చేసిన తర్వాతే తాను సహజంగా గర్భం దాల్చినట్లు చెప్పారు. అలాగే, ఒకవేళ ఐవీఎఫ్ చేయించుకున్నా అందులో తప్పేమీ లేదని, అలా జరిగి ఉంటే దాన్ని దాచే అవసరం తనకు లేదని ధైర్యంగా చెప్పారు. “నా శరీరం నా ఇష్టం. నాకు నచ్చినప్పుడు, నేను సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావాలని నిర్ణయించుకున్నాను” అంటూ అసత్య ప్రచారాలపై ఘాటుగా స్పందించారు. ప్రస్తుతం తాను ఏడు నెలల గర్భవతినని వెల్లడించిన శివజ్యోతి, డాక్టర్ల సూచనల మేరకే రిపోర్టులను బయట పెట్టలేదని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితంపై తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారికి ఇది చివరి హెచ్చరిక అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇచ్చారు.

## ఎట్టకేలకు విడుదలవుతున్న అనుపమ పరమేశ్వరన్ ‘లాక్ డౌన్‘




యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ డ్రామా ‘లాక్‌డౌన్‘ విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు “ప్రతి విరామానికి ఒక అర్థం ఉంటుంది.. జనవరి 30న లాక్‌డౌన్ చిత్రం థియేటర్లలోకి వస్తోంది“ అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. వాస్తవానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 5నే విడుదల కావాల్సి ఉండగా, చెన్నైతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, ‘దిత్వా‘ తుపాను ప్రభావం కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత డిసెంబర్ 12న విడుదల చేయాలని భావించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అది కూడా సాధ్యపడలేదు. ప్రేక్షకుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంటూ అప్పట్లో లైకా సంస్థ సినిమాను వాయిదా వేసింది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ నెలాఖరున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ ‘అనిత‘ అనే పాత్రలో కనిపిస్తుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఇబ్బందులు పడుతూ, బయట అప్పుల కోసం ప్రయత్నించే ఓ యువతి కథగా ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చార్లీ, నిరోషా, లివింగ్‌స్టన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన్ఆర్ రఘునందన్, సిద్ధార్థ్ విపిన్ సంగీతం అందించగా, ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే ‘యూ/ఏ‘ సర్టిఫికెట్ జారీ చేసింది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి.



# ఇష్యూని తప్పుదోవ పట్టించారు

**ట్రోలింగ్ పై రేణూ దేశాయ్ స్పందన**
**తనను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేయడం వల్ల ఎలాంటి లాభం లేదన్న రేణూ దేశాయ్**
**తాను చెప్పిన ఉద్దేశాన్ని పక్కన పెట్టి, ఇష్టం వచ్చిన రీతిలో వీడియోలను వైరల్ చేస్తూ అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపణ**
**అన్ని కుక్కలను ఇబ్బంది పెట్టడం ఏమాత్రం భావ్యం కాదన్న రేణూ దేశాయ్**

వీధి కుక్కల దాడి ఘటనలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై నటి, సామాజిక కార్యకర్త రేణు దేశాయ్ తీవ్రంగా స్పందించారు. తనను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, సమస్య పరిష్కారం కాదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల వీధి కుక్కల సమస్యపై తాను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి 30 నిమిషాలకు పైగా సుదీర్ఘంగా మాట్లాడానని, అయితే అందులో కొన్ని మాటలను మాత్రమే తీసుకుని వక్రీకరించారని రేణు దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చెప్పిన ఉద్దేశాన్ని పక్కన పెట్టి, ఇష్టం వచ్చిన రీతిలో వీడియోలను వైరల్ చేస్తూ అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే తనపై ట్రోల్స్ చేయిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆమె పేర్కొన్నారు. కొన్ని కుక్కలు మనుషులను ఇబ్బంది పెట్టిన మాట వాస్తవమే కావొచ్చుని, కానీ ఆ కారణంతో వీధుల్లో ఉన్న అన్ని కుక్కలను ఇబ్బంది పెట్టడం ఏమాత్రం సబబు కాదని రేణు దేశాయ్ అభిప్రాయపడ్డారు.